**తను, తనకే అర్థం కానప్పుడు యెదుటివారేమన్నా అపార్థంచేసుకోవచ్చు. అద్దంలాంటి అవతలి మనసులో తన బొమ్మ కనిపిస్తే....క్లైమాక్స్ మారదూ మరి?**

హైదరాబాదు సమ్మర్ యిన్స్టిట్యూట్ నుండి బొద్దుగా, ముద్దుగా, జనంతో పిటపిటలాడుతోన్న సరికొత్త ఆల్విన్ బ్లిట్ జెలాండు బస్సులా అట్టహాసంగా వొచ్చేడు భానుమూర్తి.

వచ్చేడన్న మాటేగానీ, వచ్చిందగ్గర్నుండీ హారతి కర్పూరంలా భగభగా మండిపోసాగేడు, గుళ్ళో దేవుడిక్కూడా ముచ్చెమట్లు పోసేలా.

ఎండలూ, ధరలూ, ఎన్నికల్లో వోడిన యావజ్జీవ ప్రజాసేవకులూ మరీ ముదనష్టంగా మండిపోతున్న ఈ పిచపకాలంలో భానుమూర్తి మంట ఎవరినీ ఆకర్షించకపోవచ్చును. అయితే ప్రచారంకోసమే మండిపడడం భానుమూర్తి అలవాటుకాదు. అట్లా మండడం తన్నుమాలిన ధర్మానికీ మొదలుచెడే బేరానికీ దారితీసినా వెనుదీయడు. అల్లాటప్పా విషయాలకు భానుమూర్తి కదలడు. మరికదిలాడో కొండను తవ్వైనా ఎలకను పట్టకమానడు.


ఇప్పుడు భానుమూర్తి అల్లాంటి పని తొందరలోనే వున్నాడు. రాంబాబును పట్టాలన్నది అతని అర్జెంటు లక్ష్యం. పట్టి దారితప్పిన ఉల్కలా, పేలటానికిసిద్ధంగా వున్న హైడ్రోజన్ బాంబులా, వాడిమీద పడిపోయి, వీలున్నంత మేరా ప్రపంచాన్ని కలుపుకుని భస్మమైపోవాలన్నది అంతిమ లక్ష్యం.

దారితప్పిన ఉల్కలా, పేలటానికి సిద్ధంగా వున్న హైడ్రోజను బాంబులా రూపాంతరం చెందడం భానుమూర్తికి అట్టే కష్టమైన పనేంకాదు. హైదరాబాదు హ్యాండ్ బాగ్‌లోంచి తనకు రాంబాబు రాసిన ఉత్తరం పైకితీసి చదివేసుకుంటే చాలు; యెన్ని మెగాటన్నుల శక్తిగా మారాలనుకుంటే అన్ని మెగాటన్నుల శక్తిగాయిట్టే మారిపోగల్డు. భానుమూర్తి ప్రస్తుతః మాటల్నీ. వాటిని పదేపదే వాడుకొని బతికే జనాన్నీ వృత్తిపురుగుల్నీ. వాటిని వాడుకొని బతికే బల్లుల్నీ చూసినట్లు చూసేవాడు. కానీ రాంబాబు రాసిన ఉత్తరం చదివిన లగాయతూ సదరు అభిప్రాయాన్ని ఆ మూలాగ్రం పునర్వ్యవస్థీకరించి పైరెండు శాస్త్రీలనూ సగం కుళ్ళిన శవాల్నీ, వాటిని ఆప్యాయంగా దొలుచుకొని తినే క్రిముల్నీ చూసినట్లు చూస్తున్నాడు.

అనన్య సామాన్యమైన ఇట్లాంటి అత్యంత ఆధునిక అవగాహన కలవాడు కాబట్టే భానుమూర్తి రాంబాబు ఉత్తరాన్ని వెయ్యేన్నివొకటోమారుగూడా శాస్త్రీయంగా బయటకు లాగి, అక్కసుగా అక్షరాన్ని పళ్ళతో చీల్చి. మళ్ళీ అతికించి కూడబలుక్కొనిచదివేడు. అట్లా చదవడం ఆతని వ్రతం. అక్షరాల్నీ మాటల్నీ ఆ మాత్రం నిశితపరిశీలనకైనాగురిచేయకపోతే వాటిల్లోంచి న్యాయమైన అర్థాన్ని పిండడం సాధ్యంకాదని అతని దృఢ విశ్వాసం.

ఆవేశకావేషాలు లేకుండా ఆ ఉత్తరాన్ని విశ్లేషించాలని భానుమూర్తి తపన. దాదాపు నెలరోజులక్రితం, ఏప్రిల్ అయిదవ తేదీ మధ్యాహ్నం 12-29 గంటలకు బట్వాడా చేయబడిన సదరు ఉత్తరం, యేదుర్మహూర్తబలంవల్లనో కేవలం 12-31 గంటలకే కంఠతా వొచ్చేసింది. ఒకేఒక్క విహంగావలోకనంతోనే అంతోటి ప్రమాదం జరక్కపోయి వుంటే భానుమూర్తి ఆ ఉత్తరాన్ని మరోమాటు కన్నెత్తి చూసేవాడేకాదు. కుస్తీపట్టి కంఠతా పట్టిన డైలాగులు సైతం సమయానికి తోచిచావక గిలగిల్లాడే భానుమూర్తి అవ్వాళా సదరు ఉత్తరంలోని మాటలు క్రమం తప్పకుండా కంఠతా వొచ్చేయడంతో విలవిల్లాడాడు. యెండాకాలపు ఫాను క్రింద వుండి కూడా ఫ్రిజిడేర్‌లోని మాంసపు ముక్కలా బిగుసుకు పోయేడు.

యాభై ఆరు అంగుళాల పొడవూ పది అంగుళాల వ్యాసార్థమూ గల స్థూపాకారపు యెర్రటి ఆడశాల్తీకి బొంగరపు కీలు సాయంతో వో చివర్ని నాలుగంగుళాల వ్యాసార్ధం గల గోళాకారపు వస్తువును అతికి. దేగచూపు కళ్ళు ఇచ్చి. ప్రాణం పోసి. ఓ చెవులపిల్లి ముహం మొగుడ్ని కట్టి. ముహాన మూన్నామాల యూనివర్సిటీ బి. యిడి. పట్టాకట్టి. సొరకాయలపాలెం బాలికల హైస్కూల్లో వదిల్తే సదరు శాల్తీని క్లుప్తంగా మేరీ కృపాకరం అంటానికి భానుమూర్తికెట్టి అభ్యంతరమూ వుండదు. ఉదయం తొమ్మిదిన్నర నుండి పదిలోపూ సాయంకాలం అయిదునుండి అయిదున్నర లోపూ. (ఆదివారాలూ, తతిమ్మా సెలవులూ వినా) హైస్కూలునుండి, బస్సుస్టాండుకు పోయేదారిలో. మీ యెదురొమ్ముల్లోనో. వీపునో, చాలా దూరంనుండి యేవో యెక్సరే చూపులు తొలుస్తున్నట్లయి. నిశ్శబ్దంగా ఆకాశంలో యెగిరే దేగను అప్పుడే చూసిన వొంటరి కోడి



పిల్లకు కలిగే అనుభూతిని మీలో కలిగించి నట్లయితే: మీరు చాలా ఖరీదైన మనుష లనీ, ఆ చూపులకు మీరంటే యిష్టమనీ, ఆ చూపులు మేరీ కృపాకరంవి అనీ యిట్టే చెప్పేయవచ్చు. అసలు ఆవిడకు జీవితంలో రెండే రెండు హాబీలు: ఖరీదైన మనుషులూ, ఖరీదైన రూమర్లూను. ఆవిడ మాటలను యెవ్వరూ తీసెయ్యరని ఆవిడ నమ్మకం. అట్లా తీసేసే వాళ్ళంటే మా చెడ్డకోపం. అపర్ణకు చెబుతూ, ఆవిడ స్టూడెంట్సుకు లెక్కల ట్యూషను చెప్ప నని తెగేసి చెప్పినప్పటి నుంచి బోయ్సు హైస్కూలు భానుమూర్తి అంటే ఆవిడకు చెప్పలేనంత అసహ్యం. ప్రేమనుగానీ, ద్వేషాన్నిగానీ, మహా కళాత్మకంగా అభిన యించగల ఆవిడ చేతుల్లో మిడతంభొట్లు లాగా దొరికాడు భానుమూర్తి.

టెలిగ్రాఫిక్ యిన్విటేషన్ మీద మార్చి పదిహేనున హైదరాబాదు చేరిన భాను మూర్తికి, ఆలస్యంగా గుర్తుకు వచ్చింది




తను వస్తూవస్తూ, అపర్ణకు అప్పగింతలు పెట్టి రాలేదని. "ఎంతదారుణం జరిగి పోయింది" అని గగ్గోలు పడ్డాడు. సమ్మర్ యిన్స్టిట్యూట్ లాంటి అతిచిన్న ఆకర్షణకే తబ్బిబ్బైపోయి విధ్యుక్త ధర్మాన్ని విస్మ రించినందుకు తన్నుతాను మనసారా తిట్టి పోసుకున్నాడు.

మార్చి యిరవై నుంచి అపర్ణకు పరీ క్షలు. తనుంటే రాత్రి పదిన్నరదాకా చదివించేవాడు. ఆ తర్వాత టంచనుగా నిద్రపుచ్చి తెల్లవారుజామున అయిదింటికే లేవగొట్టేవాడు. అర్థంకానివి వో పిగ్గా బోధపరిచేవాడు. అలిగితే బతిమాలేవాడు. యేడిస్తే కన్నతిప్పలూ పడి వోదార్చే వాడు. అంత హైరానా ఆ అమ్మాయి కోసం యెందుకు పడేవాడంటే - అదేం ప్రశ్న? ఆ అమ్మాయికి భానుమూర్తి పోర్టుపోలియోలేని గార్డియన్ యేంజెల్.

సదరు యేంజల్‌హుడ్‌ని చూసి మేరీ కృపాకరం కళ్ళలో బోల్డు పచ్చభాస్వరం పోసేసుకుంది: "ధనమూల మిదంజగత్:

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :
Samaj Kalyan (R.L. 78)
(P. o) Katri Sarai (Gaya)

డా॥పి.వి.కె.రావ్, B.A.. సెక్స్‌స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్, వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్న దగుట, శీఘ్ర స్ఖలనము-శుక్లనష్టము, సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.
రావ్స్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.
SUVARNA

చూశారా? డబ్బున్న వాళ్ళనికదా భానుమూర్తి వాళ్ళ యింటికివెళ్ళి ట్యూషన్ చెబుతున్నాడు. నోరు విప్పితే మరి నోట పట్టని ఆదర్శాలు. యెందుకండీ అవి? బజార్నపడి టోకున జనాన్ని మోసం చేయడానికి కాకపోతే!" అని చాటున మాటున మేళమాడింది. తన వసతిగృహం (సౌరాయలపాలెంలో అమ్మాయిల లాడ్జింగ్ మరియు బోర్డింగ్ సహిత ట్యుటోరియల్ హోమ్ లేని కొరతను ఆవిడ చాలాకాలం క్రిందటే నడుంకట్టి తీర్చింది) అమ్మాయిలకు లెక్కల్లో ట్యూషన్ చెప్పనన్నాడన్న అక్కసుతో తన యింట్లోకి పొర్లు దండాలతో నడిచివచ్చే ట్యుటోరియల్ హోమ్‌లో మేష్టారుగిరీ కన్నా తానే వెదుక్కుంటూవెళ్ళి చేసే గార్డియన్ యేంజెల్ గిరీనే మహోత్కృష్టమైందని భానుమూర్తి దృఢ విశ్వాసం ఉత్తమాదర్శం యేదైనా ప్రారంభంలో విధిగా అపార్థంపాలై తీరాలి అని భానుమూర్తి నిరభ్యంతరంగా నమ్మేవాడు. అంచేతే మేరీ కృపాకరం దుష్ప్రచారానికి పబ్లికులో విచారం నటించినా, ప్రైవేటుగా యేమాత్రం తొణికేవాడేకాదు

తనకు తెలియకుండానే దొర్లిన పొరపాటు యిది. ఈ పొరపాటు పూర్వాపరాల్ని కూలంకషంగా అపర్ణకు విడమరచి చెప్పందే భానుమూర్తికి స్థిమితం దొరికేట్టులేదు. హైదరాబాదు చేరిన రోజునే ప్రయాణం బడలికైనా తీరక ముందే ప్రయాసపడి పోస్టాఫీసును వెదకి పట్టుకొని అపర్ణ స్కూలు అడ్రసుకు నాలుగు వాక్యాల ఉత్తరం ఒకటి రాశాడు.

తిరుగు టపా కోసం చాలా దుగ్ధగా యెదురు చూశాడు.

చూసి. చూసి, చూసి, విసుగుపుట్టి మానేశాడు.

తీరా మానేశాక వొచ్చింది ఏప్రెల్ అయిదున వో ఉత్తరం.


అయితే అదీ అపర్ణ దగ్గర్నుండికాదు: రాంబాబు దగ్గర్నుండి అపర్ణ బాబాయి దగ్గర్నుండి భానుమూర్తి ఆబాల్య స్నేహితుడి దగ్గర్నుండి: భానుమూర్తి అపర్ణ గార్డియన్ యేంజెల్‌గా యెదగడానికి ఆధారభూతుడైన మూలవిరాట్ దగ్గర్నుండి.

సదరు ఉత్తరంలోని మొదటి మూడు వాక్యాలూ చదివిన భానుమూర్తి పాదలేపనం లాంటిది యేమీ రాసుకోకుండానే, శాటరన్ రాకెట్ సాయం లాంటిది యేమీ లేకుండానే, భూమిచుట్టూ అస్సలు తిరక్కుండానే, చంద్రుని దాటుకొనివెళ్ళి శుక్ర కక్ష్యలో మఠంవేశాడు. ఉట్టుడియంగా మీదపడిన యింత దూరాభార ప్రయాణంకూడా భానుమూర్తి యేకాగ్రతను చెదరగొట్టలేకపోయింది. హఠాత్తుగా తన్నుకు వచ్చిన శుక్రమహర్దశ అతన్ని ప్రలోభపెటడం సరే సరి. శుక్రతలంమీద నిమ్మకు నీరెత్తినట్టు నించొని పట్టూ విడుపూ తెలీని వీర విక్రమార్కుడిలా వుత్తరంలో మిగిలిపోయిన రెండు వాక్యాలూ ముఖానికి తగిలించుకొని మరీ చదివేడు. అంతే! అదే స్పీడులో బయలుదేరిన చోటుకువచ్చి పడిపోయేడు.

ఉత్తరం సత్సాంప్రదాయ బద్ధంగా యిష్టదేవతా శ్రీకారంతోనే మొదలయింది. "మిసస్ కృపాకరం మేడ్ యిన్సల్టింగ్ యెంక్వయరీస్ అబవుట్ యూ అండ్ అవర్ అఫ్యా...."

అయితే యిందులో ఒక్క లొసుగు

నిలువుటద్దంలో చూసుకొని తల దువ్వుకోవాలని సరదాగావుంటే ఒకటి కొనుక్కోవచ్చుగా! యిలా ప్రతిరోజూ వచ్చేకన్నా!



## ఊరికి పెద్ద గ్రామపెద్ద!

గ్రామం గ్రామం అంతా ఆయన ఎంతచెప్తే అంత! దేశపరిస్థితిని అర్థం చేసుకుని క్రొత్తపథకాలను వేస్తూ సమర్థవంతంగా గ్రామాన్ని ముందుకు నడిపే బాధ్యత గ్రామపెద్దదే!!

అందుకే మన ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామ నాయకులద్వారా గ్రామీణులకు కుటుంబ సంక్షేమాన్ని తెలియజెప్పే నిమిత్తం గ్రామీణ నాయకులకు కుటుంబ సంక్షేమ పునశ్చరణ శిబిరములను తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని మారుమూల గ్రామములలో, పట్టణములలో ఏర్పాటు చేయబడ్డాయి!!

ఈ జాతీయ కుటుంబ సంక్షేమ పథకములో ప్రతి కుటుంబం అవగాహన చేసికొని ఆచరించి పాటించవలసిన ముఖ్యసూత్రం :

"మొదటి బిడ్డకై తొందర పడవద్దు!
రెండవ బిడ్డ ఇప్పుడే వద్దు!!
మూడవ బిడ్డ అసలే వద్దు!!

— జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి
తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతో నే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి

GAUTAM CHIKITSALAYA
(S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అపపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ, రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి: 26, నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-17

వుంది. మేరీ కృపాకరం యెంక్వయరీస్ చేస్తుంది. కానీ యిన్వల్టింగ్‌గా చేయదు గాక చేయదు. భానుమూర్తి అపర్ణకు రాసిన ఉత్తరాన్ని హస్తగతం చేసుకొని ఆ విడ అపర్ణ అమ్మను మూడే ప్రశ్నలు అడిగింది: "హూ యీజ్ భానుమూర్తి? యెవరీ భానుమూర్తి? అతను మీకేమవుతాడు? అపర్ణకు యెందుకు వుత్తరం రాశాడు?"

సాధారణంగా యిలాంటి "హూ యీజ్ హూ" లకు యియర్ బుక్ లాంటి అపర్ణ అమ్మ చరిత్రలో మొదటిమారుగా అవాక్కయి పోయింది.

ఈ చరిత్రాత్మక సంఘటన జరిగిన రోజు రాత్రి అపర్ణ అమ్మ అపర్ణ నాన్నను అడిగింది. "భానుమూర్తి మనకే మవుతాడు?"

మర్రోజు ఉదయం అపర్ణ నాన్న రాంబాబును అడిగేడు" భానుమూర్తిమనకే మవుతాడు?"

పదింటికి స్కూలుకి వెళుతోన్న అపర్ణను ఆపి అడిగేడు రాంబాబు: "భానుమూర్తి మనకే మవుతాడు?"

స్కూల్లో అపర్ణను ప్రత్యేకంగా నించోబెట్టి చెప్పింది మేరీ - కృపాకరం చాలా దయగా: "నిన్న నీకు హైదరాబాదునుంచి ఒక వుత్తరం వచ్చింది. అది మేడమ్ చించివేశారు."

ఇంపీరియలిస్టుల మరియు సోషలింపీరియలిస్టుల దమననీతికి గురియై, అపర్ణ వో ప్రేమలేఖను కోల్పోయినందుకు యింటర్వెల్‌లో యిష్ట సఖులు యథాశక్తి వోదార్చేరు.

తన్ను పరీక్షల వాత పడేసి ఒక్కమాటైనా చెప్పకుండా హైదరాబాదు వుడాయించిన భానుమూర్తిని గురించి యేమనుకోవాలో ఆలోచన తెగక, హైరానా పడుతోన్న అపర్ణకు భానుమూర్తి ఉత్తరం కొత్త చీకాకు తెచ్చిపెట్టింది. యిన్నాళ్ళూ తాను యెరిగిన భానుమూర్తికీ యిప్పుడు కొత్తగా వినిపిస్తోన్న యీ సమగ్ర దేశద్రోహమూర్తికీ యెంతకూ సమన్వయం కుదరక దిగాలు పడిపోయింది.

ఇహ భానుమూర్తి అవస్థ యింతా అంతా అని చెప్పవనేలేదు.

"డోంటేక్ టూమచ్ లిబర్టీ" అని వాయగలిగేడు రాంబాబు యీనాటికి.

అపర్ణను నాలుగో తరగతినుండే హైస్కూల్లో చేర్చడానికి తంటాలు పడిన వాడు, ఈ కాంప్లిమెంటు యెవరికీ తోచలేదు. అందరినీ యెదిరించి, భానుమూర్తి కోరిక తీర్చడానికి ఆ పిల్ల కాంపోజిటు లెక్కలు తీసుకున్నపుడూ, నిన్నా మొన్నటిదాకా చెవి మెలిపెట్టి ఆ పిల్లను చదివిస్తోన్నపుడూ కూడా భానుమూర్తి చనువును యింత అద్భుతంగా యెవరూ యింటర్‌ప్రెట్ చేయడానికి సాహసించలేదు. చిత్రంగాలేదూ! మూడువందల మైళ్ళ దూరాన వుండి ముక్తసరిగా మూడు ముక్కలు రాసిన మరుక్షణంలో తన దురాగ్రహం టీకా టిప్పణులతోసహా సర్వప్రపంచానికీ కరతలా మలకమైపోయింది.

ఏం చేస్తాం, మేరీ కృపాకరంలాంటి ఆత్మీయుల అవిరళకృషి అలాంటిది మరి!

రాంబాబు వుత్తరాన్ని అరిగించుకుందామని ప్రయత్నించినపుడల్లా వాతాపిలా బ్రతికి వచ్చేది దాని వెనకాలేవున్న షాక్. భానుమూర్తి ఆలోచనలు వొకదాన్ని వొకటి పిలుచుకొని, వొకదాన్ని వొకటి ముసురుకొని, వొకదాన్ని వొకటి తరుముకొని, వొకదాన్ని వొకటి నరుక్కొని, వొకదాన్ని వొకటి విరుచుకుతిని, మనసంతా కలరూపు తెలియని పీనుగుల పెంట అయ్యేది.

ఎకాయెకిన రాంబాబుతో తలపడి అయిసా పయిసా తేల్చుకోలేకపోయాడో భానుమూర్తి మంచితనం భానుమూర్తిని బతకనిచ్చేటు లేదు.

వేటాడి, వేటాడి, అభిమన్యుడు పద్మవ్యూహంలోకి దూరినట్లు గుంపులోకి దూరి తలపడ్డాడు రాంబాబుతో. "నీతో మాట్లాడాలి."

"మాట్లాడు." అన్నాడు రాంబాబు బొత్తుగా డిస్కరేజింగ్‌గా.

"ఇక్కడకాదు." మండిపడ్డాడు భానుమూర్తి.

"ఎక్కడా?" రాంబాబు గాలిలోకి చూశాడు "అక్కడా?" అన్నట్లు.

"వొంఠిగా." అన్నాడు భానుమూర్తి 'ఠి'ను వాడుపుగా గింగిరాలు కొట్టిస్తూ.

"వోహో" భానుమూర్తి వాడుపును రాంబాబు మెచ్చేడులా వుంది.

"సరిగ్గా మధ్యాహ్నం పంద్రెండుకు. మీ మేడమీదే." రాంబాబు మెచ్చుకోలు భానుమూర్తిమీద పనిచేయలేదు. క్రూరంగా డెడ్‌లైను గీసిపారేశాడు.

"వోహో" రాంబాబు చాలా క్లుప్తంగా ముగించాడు.

భానుమూర్తికి మతిపోయింది.

ఇప్పుడు రాంబాబు దేన్ని మెచ్చుకున్నట్లు? తను పెట్టిన ముహూర్తాన్నా? సూచించిన స్థలాన్నా? ఫైటింగ్ స్పిరిట్‌నా?

సరిగ్గా టైముకి హుషారుగాలేచి, ముఖానికి సోపువేసి, వొంటికి షర్టూ పాంటూ వేసి, వీధిలో శకునం చూసి మరీ బయల్దేరాడు. జైత్రయాత్ర చేపట్టిన దశలో

శకునలోలుడైనాడని భానుమూర్తిని మనం నిందించి ప్రయోజనం లేదు మహానుభావులెందరో యేదో ఒక దశలో యేదో వొక లౌల్యగ్రస్తులుకాక తప్ప లేదు పోతే అది ఫ్యూడల్ లౌల్యమా. బూర్జువా లౌల్యమా. యింపీరియలిస్టు లౌల్యమా. రియాక్షనరీ లౌల్యమా అన్న విషయం పుణ్యకాలం కాస్తా గడిచిపోయింతర్వాతగానీ తెమిలే విషయంకాదు.

ఈ లోగా గదిలో చిక్కుపడివున్న యెగటి మనిషిలోంచి చాకులాంటి చూపు వొకటి వచ్చి. భానుమూర్తిని పైనుంచి క్రిందకు రెండు ముక్కలుగా తరిగి అటో ముక్కా. యిటోముక్కా పారేసి చక్కాపోయింది. విజయవంతంగా నిర్వహించబడిన యీ ఆకస్మిక ఆపరేషను భానుమూర్తిలో పేరుకుపోయిన మతిమరుపు ట్యూమర్‌ను మొదలంట కోసి తీసివేసింది.

దరిమిలా వొంటిని కుదేసుకొని. వొక్క అంగంపే వొక్కటి వెనక్కువేసి ఆగి, వూపిరి పీల్చుకొని అన్నాడు భానుమూర్తి: "నువ్వా!"

"వూ" అంది అపర్ణ చేతిలోని పుస్తకం కింద పారేసి లేచి నించుంటూ.

యెట్లా మొదలెడితే ఆ అమ్మాయిని వోదార్చవచ్చో చప్పున తోచలేదు.

తటపటాయించి, తటపటాయించి అడిగేడు. "పరీక్షలు బాగా రాసేవా?"

"వూ" అంది అపర్ణ దిక్కులుచూస్తూ.

గ్రవించి పోయేడు భానుమూర్తి. ఎప్పుడూ ప్రవహించే సెలయేరులా గలగలలాడే అపూ యెంత మూగదై పోయిందీ! యెటో చూస్తోన్న ఆ కళ్ళు తను కొంచెం తొలగి దారియిస్తే ఆ అమ్మాయిని వెంటేసుకొని పారిపోయేలా వున్నాయి.

నిగ్రహించుకోడానికి సాధ్యంకాని అనుకంపతో అపూ ముఖంలోకి చూస్తూ యేదో అనబోతోన్న భానుమూర్తి ముఖం వున్నట్లుండి నల్లబడింది.

యేమిటిది ?- అపూకూడా నమ్ముతోందా తను ప్రేమలేఖ రాశానని ?

చిత్రమైన నిరాశ భానుమూర్తి వొంట్లోని సత్తువను సాంతం లాగేసింది. బేలగా పిరికిగా అపూవేపు చూశాడు.

"అపూ.... నువ్వూ.... నువ్వూ.... అట్లాగేనా ?" అన్నాడు సుడిగుండంలో చిక్కడిపోయి, తను బయటపడనని తెలిసీ పెనగులాడుతున్న వాడిలా.

ఒకొక్కక్క అడుగే ముందుకు వస్తోన్న అపూ వొడ్డున తెగిన కెరటంలా చెదిరిపోయింది. దోసిట్లో ముఖం ముడుచుకొని కట్టలుతెగిన యేడుపుతో వాదు వేసుకూర్చుంది.


బోంబేడైయింగ్‌వారి సరిక్రొత్త సూటింగ్స్ రకాలు మోడ్రెటా. బుల్లెట్. పిలావెస్ట్. గోల్డుబ్రాండ్. డెనామిట్. మెజస్టిక్ మరియు వూలు సూటింగ్స్ 100% పోలిస్టరు షర్టింగులకు దయచేయండి.

KANTA CHAP

బోంబే డైయింగ్ షోరూం,

శ్రీ లక్ష్మి, కొత్తగూడెం.

**Radio T. V. Audio**

6-months 6 hours daily from 11 a.m.—5 p.m. 16 NOV

Job ? or start independently your own servicing, repair, business ? Syllabus covers entertainment Electronics including T.V's Transistors, Tape Recorders, Stereo, Record Players, Public address system & Electric guitar.

**Refrigeration-Air conditioning**

4 months - 11 a.m.- 5 p.m. syllabus covers Refrigerators, 16 NOV Air-conditioners, Water-coolers, Bottle coolers.

Limited Hostel facility available. Limited vacancies, qualification Metric & above eligible Ensure your seat to-day to brighten your future.

dc Datamatics corporation
Liberty Bldgs., Bashirbagh, Hyd. 29.

శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము

Flat No. 9, M.I.G H., Vidyanagar Main Road,
Near S. V. E. S. College, Hyderabad-500 044

ప్రవేశములకు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారిచే నిర్వహించబడు Agriculture Lower Grade మరియు Higher Grade పరీక్షలకు విద్యార్థీ. విద్యార్థినులు Postal ద్వారాగాని Regular గా గాని 5 మాసముల శిక్షణ పొందవచ్చును.

8th pass లేదా S S.C , Inter, Degree pass or fail అయినవారు Lower Grade కు Lower pass అయినవారు Higher Grade కు అర్హులు పరీక్ష పాస్ అయిన పిదప ఫీల్డుమెన్. ఫీల్డు అసిస్టెంటులుగా చక్కెర కంపెనీలలో, సమితి ఆఫీసులలో. వ్యవసాయశాఖలలో. బ్యాంకులలో రు. 450/- జీతం పొందవచ్చును.

దరఖాస్తు మరియు ఇతర వివరాలకు రు 3/-లు స్వయముగా లేదా M O ద్వారా చెల్లించి పై చిరునామాద్వారా పొందవచ్చును. ఆఫీసు వేళలు 10 A M. to 4 PM. (క్లాసులు మొదలైనవి)

PRINCIPAL

Rainbow Ads

ఇప్పుడు భానుమూర్తి అన్న మాటలే అపూ యీ నెలరోజుల్లో విన్న తొలి వోదార్పు.

నిరాశ పరారయింది. భానుమూర్తి కుదుటపడ్డాడు.

అపర్ణ ప్రక్కనే కూచుని ఆ అమ్మాయి తలను చేత్తో పైకెత్తి ఓదార్పుగా అన్నాడు "అపూ, ఏడవకు. నేను కూడా నిన్ను యేడిపించి తమాషా చూద్దామని వచ్చా ననుకొన్నావా? యిట్లా యేడిపించడానికి యెవరికేమి హక్కుందో తేల్చుకుందామనే వచ్చాను."

అపూ యేడుపు మానలేదు.

"అమ్మ యేమందీ?" అనడిగేడు ఆ అమ్మాయిని మాటల్లోకి దించాలని.

అపర్ణ తల వూపింది.

"నాన్న?"

తల అట్లానే వూగింది.

భానుమూర్తి యిబ్బందిలో పడ్డాడు. అంతా కృతకంగా వుంది. ఆ అమ్మాయిని మాటల్లోకి దించడం యెట్లానో తోచడం లేదు. మాటల్లోకి దించకుండా ఆ అమ్మాయి మూగ వెక్కిళ్ళను అదుపు చేయడం సాధ్యమయ్యేలా లేదు.

"మీ చిన్నాన్న నాకు ఉత్తరంరాశాడు" అన్నాడు.

తెలుసునన్నట్లుగా అపర్ణ మూగగా చూసింది.

"ఎందుకలా రాశాడో తేల్చుకుందామనే వొచ్చాను."

అపర్ణతో మాట్లాడడంకంటే నిశ్శబ్దంతో పోట్లాడమే భానుమూర్తి తక్షణ కర్తవ్యంగా వుంది.


అపర్ణ తల విదిలించుకొని, కొద్దిగా వెనక్కి జరిగి మొహం ప్రక్కకు తిప్పుకొంది. మామూలుగా అది ఆ అమ్మాయి అలకకు సంకేతం.

"యేమంటావ్?" అన్నాడు భానుమూర్తి సంకేతాన్ని అందుకోకుండా.

తల వూగిస్తూ, మొదటిసారిగా రెండక్షరాల పదాన్ని వాడుతూ "వొద్దు" అంది అపర్ణ బొంగురుగా, గుసగుసగా.

భానుమూర్తి వింతగా చూసేడు. అపర్ణ ఈ అపవాదును మోయాలనే అనుకొంటోందా? తను అనుకున్నట్లుగా ఈ అమ్మాయికి సిగ్గుగా, బాధగా, కసిగా అవమానంగా లేదా?

భానుమూర్తికి ఆలోచనలమీద పట్టు దొరకలేదు. పట్టుదొరక నందుకు అతనికి యెవరిమీదనో కోపంగావుంది. ఆ యెవరో "ఫలానా" అని తెలిస్తే సదరు శాల్తీ మనిషి అయినా, మాను అయినా, యెదట



కాల్చు బాబూ! కాల్చు!
కాకరవత్తుల్ని కాల్చు,
కటిక చీకటిని చీల్చు!

ఫొటో : డి. రూబన్, విజయవాడ

వున్నా, యెక్కడా లేకపోయినా వెదికి పట్టుకొని ఆలస్యం చేయకుండా మింగేసి ఆ మీదట నెమరు వేయడానికి ఫ్రై చేయాలని వుంది. భానుమూర్తికళ్ళలోని రక్తనాళాలు కళ్ళను చీల్చుకొని బయటకువచ్చి సదరు శాల్తీని వెదకుతున్నాయ్.

భానుమూర్తి కళ్ళు పెద్దవై, యింకా పెద్దవై రాలిపోతున్న ఉల్కల్లా వొక్కసారి భగ్గుమన్నాయ్.

తనమీద అధికారం సంపాదించాలని చూస్తున్న యీ ఆలోచనలు తనవి.... తనవి.... కావు, కావు, కావు, కానేకావు.

భానుమూర్తి నిస్సహాయంగా అపర్ణ వేపు తిరిగాడు. భానుమూర్తికి వొక్క అడుగుదూరంలో ఆ అమ్మాయి కొంత విశ్రాంతిగా, మరింత లగ్జూరియస్‌గా కూర్చొని వుంది. ఆ పిల్ల పెద్ద పెద్ద కళ్ళు భానుమూర్తిని వింతగా అనిమేషంగా తృప్తిగా చూస్తున్నాయి. భానుమూర్తి వెన్నులోంచి బయలుదేరిన ఓ సన్నటి వొణుకు అతని మొహంమీది కండరాల్ని గమ్మత్తుగా వూరించి గాలిలో కలిసింది.

భానుమూర్తి గజిబిజిగా ముందుకు జరిగాడు.

తన ముఖాన్ని ఆ అమ్మాయి ముఖం దగ్గరగా పెట్టి "యేం? యెందుకు?" అన్నాడు పొడిగా. క్రితం అపర్ణ అభ్యంతరానికి కారణం అడుగుతూ.

అపర్ణ పలకలేదు. తల వెనక్కి తీసుకోనూలేదు. కళ్ళు యింకొంచెం పెద్దవి చేసి చూసింది. ఆ ప్రశ్నల పూర్వాపరాలు ఆ అమ్మాయికి గుర్తులేవు.

భానుమూర్తి ముఖం చుట్టూ అపర్ణ విడుస్తోన్న వూపిరి పేరుకుంటోంది. అందులో భానుమూర్తి కిష్టమైన సెంటు వాసనలు విరుస్తోంది.

యిందాకటి కన్నీరు యిగిరి అపర్ణ బుగ్గల్లో భానుమూర్తి కిష్టమైన వేడి పరచుకుంటూన్నట్లూ. అపర్ణ కళ్ళు యింతై, అంతై, అల్లంతై, భానుమూర్తిలో కనిపించని దేన్నో వెదుకుతోన్నట్లూ తోచింది.

ఆ క్షణం జారకుండా, ఆ కలయిక విడకుండా—

ఆ క్షణం విడకుండా, ఆ కలయిక జారకుండా—

వున్నట్టుండి భానుమూర్తి కాళ్ళక్రింద భూమి భాంగ్రా డాన్సు చేసినట్లయింది. యెక్కడో వెదకబోయిన కెంపులు తన చెంపల్లోంచే రాలినట్లయింది. యెవరో తన్ను దయదలిచి విషాదయోగం నుండి గబగబా మోక్ష యోగందాకా లాగి వేసినట్లయింది.

చిన్నప్పటినుండి తను నమ్మకంగా యెరిగున్న కథ చిత్రంగా క్లైమాక్సు మారిపోవడంతో బిత్తర పోయాడు భానుమూర్తి. యింకా పాత వాసనలు వదలక తల పంకించాడు.

మరుక్షణంలో ఆత్మప్రబోధంపూర్తయి యుద్ధానికి సిద్ధమవుతోన్న అర్జునుడిలా చురుక్కున లేచి నించున్నాడు.

తను అపర్ణను ప్రేమిస్తున్నాడో, ఆగర్భ్యాన్ని అవధరిస్తున్నాడో మేరీ కృపాకరాన్ని సంస్కరిస్తున్నాడో వితర్కించుకోలేదు.

ఇప్పుడు అతని మనసులో అపర్ణపట్ల జాలిలేదు; మేరీ కృపాకరంపట్ల ద్వేషం లేదు; రాంబాబుపట్ల కోపంలేదు.

అపర్ణ యెక్కడుందో వెదకలేదు. రాంబాబు వచ్చాడోలేదో చూడలేదు.

పోగొట్టుకొన్న మోహాన్నీ, పొందిన స్మృతినీ, ఉపయోగించడానికి పనికివచ్చే కురుక్షేత్రాన్ని వెదుక్కుంటూ మేడదిగి వచ్చి నేరుగా జీవితంలో పడిపోయాడు భానుమూర్తి. ★